క్లుప్తంగా

వాటర్ ట్యాంకు ప్రారంభం


ట్యాంకును ప్రారంభిస్తున్న సర్పంచ్, నాయకులు

ఉరవకొండ: స్థానిక 7వ వార్డు సత్యనారాయణ పేటలో నూతనంగా నిర్మించిన మినీ సిస్టం ట్యాంకును సోమవారం మేజర్ పంచాయతీ సర్పంచ్ లలితమ్మ ప్రారంభించారు. పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజుతో కలసి ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు రూ.1.50లక్షలతో సిస్టం ట్యాంకును ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గోవిందు, మాజీ ఎంపీపీ చంద్రమ్మ, టౌన్ బ్యాంకు ఉపాధ్యక్షుడు చెంగల మహేష్, నాయకులు ఓబన్న, కోఆప్షన్ సభ్యులు సలీం, పార్టీ చేనేత విభాగం నాయకులు నిమ్మల వెంకటరమణ, ప్రకాష్, ఆసీఫ్, పచ్చి రవి, సాధు వెంకటస్వామి, పోసా రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అధైర్య పడకండి..


ప్రశాంతి కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎంపీ

కంబదూరు: అండగా ఉంటాను..అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని ఎంపీ, నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య భరోసా కల్పించారు. విద్యుదాఘాతంతో మృతి చెందిన తిమ్మాపురం సచివాలయం-2 పంచాయతీ కార్యదర్శి ప్రశాంతి కుటుంబాన్ని సోమవారం ఆయన పరామర్శించారు. కొత్త ఐపార్సుపల్లి గ్రామానికి వెళ్లి సంఘటన గురించి తెలుసుకుని మృతురాలి తల్లిదండ్రులను ఓదార్చారు. కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం ఇప్పించడానికి కృషి చేస్తానన్నారు. ఎంపీ వెంట జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, వాల్మీకి సేవా సంఘం తాలూకా అధ్యక్షుడు గోవింద్, నాయకులు దొణస్వామి, డాక్టర్ బొమ్మయ్య, బొట్టవానిపల్లి ఆంజి, ఎంపీటీసీ భాస్కర్, మల్లి, దొడగట్ట సూరి ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

రాయదుర్గం: రాయదుర్గం మండలంలోని బీఎస్‌హళ్లి, గుమ్మఘట్ట మండలం భూపసముద్రం 132 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ బాలచంద్ర తెలిపారు. కెంచానపల్లి, కాశీపురం, జుంజురంపల్లి, మల్కాపురం, భూపసముద్రం, బీఎస్‌హళ్లి, బొమ్మక్కపల్లి, రాయంపల్లి, వద్ర హొన్నూర్, నేత్రపల్లి, బేలోడు గ్రామాల ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం


మాట్లాడుతున్న పట్టణ సీఐ హరినాథ్

కళ్యాణదుర్గం: ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితమని పట్టణ సీఐ హరినాథ్ అన్నారు. స్థానిక ఆర్టీసీ డిపో ఆవరణలో సోమవారం రోడ్డు భద్రతా మాసోత్సవాలు ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా హాజరైన సీఐ మాట్లాడుతూ డ్రైవర్లు క్రమశిక్షణతో మెలగాలన్నారు. ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చే వరకు నిబద్ధతతో పనిచేయాలన్నారు. అనంతరం డీఎం రామచంద్ర డ్రైవర్లకు, సిబ్బందికి పలు జాగ్రత్తలను వివరించారు. ఫిబ్రవరి 14 వరకూ మాసోత్సవాలను నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ ట్రాఫిక్ అధికారులు మాదన్న, ఇందిరమ్మ, కార్మికులు పాల్గొన్నారు.

యువత సన్మార్గంలో నడవాలి


మాట్లాడుతున్న నరసింహారావు

కంబదూరు: యువత చెడు మార్గాలని వీడి సన్మార్గంలో నడవాలని లైఫ్ రివైవల్ మినిస్ట్రీస్ సభ్యులు కల్యాణ్, నరసింహారావు, విశ్వ ఆనంద్, స్టీఫెన్ పాల్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని సీఅండ్‌ఐజీ మిషన్ చర్చిలో ఒక రోజు యవనస్థుల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బైబిల్‌లోని విషయాలను యువతకు ఉపదేశించారు. కార్యక్రమంలో పాస్టర్ జేమ్స్, పాస్టర్ల సంఘం తాలూకా అధ్యక్షుడు చల్లా కిషోర్, సంఘ పెద్దలు దినకర్, జాన్ శాస్త్రి, ప్రభుదాసు, పాల్, విజయ్ కుమార్, జకరయ్య, జాకబ్ పాల్గొన్నారు.

19 నుంచి కులగణన సర్వే

గుమ్మఘట్ట: మండల వ్యాప్తంగా గ్రామాల్లో ఈ నెల 19 నుంచి కులగణన సర్వే చేపడుతున్నట్లు ఎంపీడీఓ నరసింహమూర్తి మంగళవారం తెలిపారు. వలంటీర్లు, సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి సర్వే చేస్తారన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్వేకు ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి, సంక్షేమం


బ్రహ్మసముద్రం మండలం కన్నేపల్లిలో మాట్లాడుతున్న ఎంపీ రంగయ్య. చిత్రంలో ఎమ్మెల్యే శంకర నారాయణ, జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య


శెట్టూరు మండలం యాటకల్లులో తారురోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎంపీ తలారి రంగయ్య

- ఎంపీ తలారి రంగయ్య, ఎమ్మెల్యే శంకరనారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా

బ్రహ్మసముద్రం/శెట్టూరు: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని అవుతుందని అనంతపురం ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య, ఎమ్మెల్యే, అనంతపురం పార్లమెంటు సమన్వయకర్త మాలగుండ్ల శంకరనారాయణ , వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య అన్నారు. సోమవారం బ్రహ్మసముద్రం మండలంలోని కన్నేపల్లిలో తారురోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేపట్టారు. వారు మాట్లాడుతూ... ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. పార్టీలు, కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కన్నేపల్లి నుండి శెట్టూరు మండలం యాటకల్లు వరకు దాదాపు 20 కిలోమీటర్లు తారు రోడ్డు నిర్మాణానికి రూ. 13 కోట్లతో నిధులు విడుదల చేయడంతో, భూమి పూజ చేశామన్నారు. అదేవిధంగా కన్నేపల్లి – భూపసముద్రం వేదావతి హగరి నదిపై వంతెన నిర్మాణ ం కోసం సీఎం జగన్ మోహన్ రెడ్డి దాదాపు రూ. 30 కోట్లు వెచ్చించారన్నారు. త్వరలో వేదావతి వంతెన నిర్మాణానికి భూమి పూజ చేసి పనులకు శ్రీకారం చుడతామన్నారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన చేస్తున్న సీఎం జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించి ముఖ్యమంత్రిని చేసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్మన్ మీసాల రంగన్న, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, ఎంపీపీ కంభం చంద్రశేఖర్ రెడ్డి, మండల కన్వీనర్ బసవరాజు, సర్పంచ్ గంగమ్మ, వైస్ ఎంపీపీలు సునందమ్మ, వెంకటేశ నాయక్ నాయకులు గంగాధర, దొణస్వామి, రేవన్న, నారాయణ పురం వెంకటేశులు, గోళ్ల సూరి, భట్టువానిపల్లి అంజి, గోపాల్ రెడ్డి, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ వైఎస్సార్‌సీపీ జెండా ఎగరవేద్దాం

కళ్యాణదుర్గంలో మరోమారు వైఎస్సార్‌సీపీ జెండాను ఎగరవేద్దామని సమన్వయకర్త, ఎంపీ తలారి రంగయ్య, పార్లమెంట్ సమన్వయకర్త, ఎమ్మెల్యే శంకర్ నారాయణ అన్నారు. సోమవారం వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్యతో కలసి వారు తారు రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. యాటకల్లు నుంచి బ్రహ్మసముద్రం మండలం కన్నెపల్లి వరకూ సుమారు 13 కోట్లతో తారు రోడ్డు నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్మన్ మీసాల రంగన్న, రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, మాజీ ఎంపీపీ రామభీమప్ప, సర్పంచ్‌లు ఈరన్న, సత్యనారయణ రెడ్డి, వన్నూరుస్వామి, సింగిల్‌విండో అధ్యక్షుడు ఎర్రిస్వామి, నాయకులు పోస్ట్ రామకృష్ణ, ముత్యాలు, దొడ్డ తిప్పేస్వామి, ఎమ్మెస్ రాయుడు, ఎంపీటీసీలు నరసింహులు, మల్లేష్ పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఎంపీ తలారి రంగయ్య

కళ్యాణదుర్గం: అనంతపురం ఎంపీ, కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య మానవత్వం చాటుకున్నారు. సోమవారం ముప్పులకుంట గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో బైకు అదుపు తప్పి దంపతులు కిందపడ్డారు. ఇదే సమయంలో ఎంపీ కళ్యాణదుర్గం నుంచి వెళ్తున్న రక్తగాయాలైన దంపతులను తన వెనుక వస్తున్న అనుచరుల వాహనంలో ఎక్కించి కళ్యాణదుర్గం ప్రభుత్వాస్పత్రికి పంపించారు. వైద్యులతో ఫోన్‌లో మాట్లాడి సరైన వైద్యం అందించాలని సూచించారు. ఎంపీ చొరవను చూసిన వారు ఇలాంటి నాయకుడు కావాలంటూ చర్చించుకున్నారు.

2024లోనూ ఫ్యాన్ ప్రభంజనమే


మాట్లాడుతున్న రాయదుర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం: వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ ప్రభంజనం తథ్యమని ఏపీఐఐసీ చైర్మన్, నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి అన్నారు. మంగళవారం తన నివాసంలో బొమ్మనహాళ్ మండల ఎంపీటీసీలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా ఎంపీపీ, ఎంపీటీసీల మధ్య సమన్వయం అవసరమన్నారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి మనమంతా పనిచేద్దామన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా ప్రతి క్కరూ సైనికుల్లా చేయాలన్నారు. పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం చేస్తూ క్యాడర్‌ను ఉత్తేజ పరిచే బాధ్యత సర్పంచులు, ఎంపీటీసీ లు, ముఖ్య నాయకులంతా తీసుకోవాలన్నారు. వైఎస్సార్‌సీపీలో చిన్న విభేదాలు కూడా లేవని, కావాలనే మన మధ్య టీడీపీ నాయకులు చిచ్చుపెట్టేలా ప్రేరేపిస్తారని హెచ్చరించారు. వారి మాటలు నమ్మి మోసపోకుండా జాగ్రత్త పడాలన్నారు. 2024లోనూ ఫ్యాన్ ప్రభజనం తథ్యమన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుంటేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. రాయదుర్గంలో నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టాలన్నదే తన లక్ష్యమన్నారు. నా స్వగ్రామం బొమ్మనహాళ్ మండలంలోనే ఉండడంతో ఇక్కడి నుంచే అత్యధిక మెజార్టీ సాధించేలా కృషి చేయాలన్నారు. అనంతరం ఎంపీటీసీ అందరూ మెట్టును ఘనంగా సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో లింగదహాళ్, దేవగిరి, ఉద్దేహాళ్, గోవిందవాడ-1, గోవిందవాడ-2, బొమ్మనహాళ్, నేమకల్లు, కురవళ్లి, ఉంతకల్లు, శింగేపల్లి, కొళగనహళ్లి ఎంపీటీసీలు గీత, హనుమేష్, కల్పన, మఠం ప్రమీళ, కొట్టాలపల్లి రమేష్, శివశంకమ్మ, చిక్కన్న, బసవరాజు, వనజాక్షి, వెంకటస్వామి, పీ తిమ్మప్ప, స్థానిక నాయకుడు, మాజీ ఎంపీపీ లాలుసాబ్ పాల్గొన్నారు.

'కాలవ' అండతోనే దళితులపై దాడులు



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు, బాధితులను పరామర్శిస్తున్న ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు

రాయదుర్గం: టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులు అండతో ఆ సామాజిక వర్గానికి చెందిన పచ్చ నాయకులు కొందరు దళితులపై దాడి చేయడం సరైంది కాదంటూ ఎమ్మార్పీఎస్ స్టేట్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ మల్లయ్య ఎగ్గడి, జిల్లా అధ్యక్షుడు బడిగి రాజు, ప్రధాన కార్యదర్శి ఓబుశేసు, ముత్యాలు, వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు ఖండించారు. సోమవారం పట్టణంలోని రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ గుమ్మఘట్ట మండలం బేలోడులో వైఎస్సార్‌సీపీ నాయకుడు రామాంజనేయుల కుటుంబంపై టీడీపీ నాయకులు తరచూ దాడులకు పాల్పడడం సరైంది కాదన్నారు. సంకాంత్రి ముందు రోజు చిల్లరకొట్టు వద్ద వైఎస్సార్‌సీపీ నాయకుడు దళిత మహరాజు అనే వ్యక్తితో చిన్నగా మొదలైన తగాదాను పెద్ద రాద్ధంతం చేశారన్నారు. దాన్నే మనసులో పెట్టుకున్న టీడీపీ నాయకులు పూజారి తిప్పక్క, బుడిమేపల్లి తిప్పక్క, పూజారి హనుమంతు, అంజినేయులు అనే వ్యక్తులు బస్టాండ్ నుంచి ఇంటికి వెళుతున్న దళిత మహరాజ్‌ను చెప్పులు, కర్రలు, రాళ్లతో దాడి చేసి గాయపరిచారన్నారు. అంతటితో ఆగకుండా సోమవారం రాత్రి దళిత కాలనీలోకి చొరబడ్డ టీడీపీ నాయకులు చౌళూరు సంజీవ, వీరాంజనేయ, కాలువ శ్రీరాములు, చిత్తప్ప, కాలువ ధనుంజయ్య, కాలువ ఎర్రిస్వామి, ఆంజనేయులు, పవన్, మడక హనుమంతప్ప, రామప్రసాద్, రామాంజనేయులు, నాగరాజు, బుడిమేపల్లి ఆంజనేయులు, తిప్పక్క, తిమ్మక్క, హనుమంతప్ప, రాయంపల్లి అంజినేయులు, ఆంజినేయులు తదితరులు మాదిగ నడుమింటి అంజినమ్మ, చంద్రశేఖర్, రామాంజనేయులు, అనంతమ్మ, వీరాంజనేయులుపై విక్షణ రహితంగా కర్రలు, రాళ్ల తో దాడులు చేశారని మండిపడ్డారు. వీరందరి పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీతో పాటు హత్య కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. డీఎస్పీ, ఎస్పీలను కలసి ఫిర్యాదు చేస్తామన్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

బాధితులను పరామర్శించిన మెట్టు

టీడీపీ నాయకుల దాడుల్లో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న దళిత నాయకులను సోమవారం రాత్రి ఏపీఐఐసీ చైర్మన్, నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పరామర్శించారు. దాడికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ అండగా ఉంటుందంటూ భరోసా కల్పించారు. విచారణ చేపట్టి బాధ్యుల పై చర్యలు చేపట్టాలని ఎస్ఐ సునీతను ఆదేశించారు.

ఊరూరా సంక్రాంతి శోభ



రాయదుర్గం పట్టణంలో నిర్వహించిన పోటీల్లో మొదటి బహుమతికి ఎంపికైన ముగ్గు

సాక్షి నెట్‌వర్క్: తెలుగువారి అతి పెద్ద పండుగైన సంక్రాంతి వేడుకలను ప్రజలు ఊరూరా సంబరంగా చేసుకున్నారు. రాయదుర్గం, ఉరవకొండ, కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని మహిళలు ప్రతి ఇంటి ముంగిటా రంగవల్లులు, వాటి మధ్య గొబ్బెమ్మలు ఉంచి సాంప్రదాయ పద్ధతులు ఉట్టిపడేలా పండుగ ప్రాముఖ్యతను చాటుకున్నారు. సద్ద రొట్టే, వేరుశనగ ఉండలు, ఇతర పిండి వంటకాలతో ఇళ్లన్నీ ఘుమఘుమలాడాయి. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి భోగభాగ్యాలు దక్కాలని మొక్కులు తీర్చుకున్నారు. చిన్నారులు గాలిపటాలు ఎగురవేస్తూ మురిసిపోయారు. ఏపీఐఐసీ చైర్మన్, పార్టీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి స్వగృహం వద్ద సంక్రాంతి వేడుకలు సందడిని తలపించాయి. ఈ సందర్భంగా మెట్టు మాట్లాడారు.. ప్రజలంతా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు కలిగి ఉండాలని ఆకాంక్షించారు. 2024లోనూ మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు.

ముగ్గుల పోటీలు

రాయదుర్గం పట్టణంలోని అవోప ఆధ్వర్యంలో సోమవారం ఆన్‌లైన్ ద్వారా(వాట్సాప్) ముగ్గుల పోటీలు నిర్వహించారు. పట్టణంలో ఆర్యవైశ్య మహిళలు ఇంటి ముందు వేసిన ముగ్గులను సోమవారం ఉదయం 9 గంటల్లోపు అవోప నిర్వాహకులకు వాట్సాప్ ద్వారా పంపిన ముగ్గుల్లో విజేతలను ఎంపిక చేసినట్లు అవోప అధ్యక్షుడు వెంకటరమేష్ తెలిపారు. మొదటి బహుమతి నాగరత్నమ్మ, రెండో బహుమతి కావ్య, మూడో బహుమతి యశోద, నలుగురికి ప్రోత్సాహక బహుమతులు అందజేశామన్నారు. అవోప కార్యదర్శి వేణుగోపాల్‌శెట్టి, మహిళా విభాగం అధ్యక్షురాలు తాయి అనిత పాల్గొన్నారు. అలాగే కళ్యాణదుర్గం, కంబదూరు, గుమ్మఘట్ట, బొమ్మనహాల్, కణేకల్లు, ఉరవకొండ, కూడేరు, వజ్రకరూరు మండలాల్లో సంక్రాంతి, కనుమ పండగ ఘనంగా నిర్వహించారు. ప్రసిద్ధిగాంచిన పెన్నహోబిలం లక్ష్మీనృసింహస్వామి ఆలయం, లక్ష్మీ వెంకటేశ్వర ఆలయం, జగదీశ్వరీ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.


ఉరవకొండలో ముగ్గులు వేస్తున్న మహిళలు


రాయదుర్గంలో ముగ్గు వేసి గొబ్బెమ్మలకు పూజలు చేస్తున్న దృశ్యం


వజ్రకరూరులో ఇంటి ముందు గొబ్బెమ్మలు ఉంచుతున్న దృశ్యం


కంబదూరులో ఇంటి ముందు ముగ్గు వేస్తున్న మహిళలు


ఉరవకొండలో ప్రత్యేక అలంకరణలో జగదీశ్వరీ అమ్మవారు


వజ్రకరూరు మండలం కొనకొండ్లలోని ఛాయామల్లేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

వైభవంగా సుబ్రహ్మణ్య షష్టి


అలంకరణలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి

కళ్యాణదుర్గం: కోటవీధిలోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో షష్టిని పురస్కరించుకుని మంగళవారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఉదయం నుంచి సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని ప్రత్యేకంగా అలంకరించి పంచామృతాభిషేకం, ఏకవార రుద్రాభిషేకం పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామిని దర్శించుకున్నారు.

మారెమ్మ జాతర ప్రారంభం


అలంకరణ మారెమ్మ

బెళుగుప్ప: మండలంలోని నరసాపురంలో ఉన్న మారెమ్మ ఆలయంలో మంగళవారం జాతరలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర రెండు రోజుల పాటు కొనసాగనుంది. మొదటి రోజు ఉదయం నుంచి ప్రత్యేక అలంకరణ పూజలు, జల్ది కార్యక్రమాలను నిర్వహించారు. మారెమ్మ అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. బుధవారం అఖండదీప జ్యోతి పూజ, పాలిజల్లు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు గ్రామపెద్దలు తెలిపారు.

స్వయంభు జోడు లింగాల దర్శనానికి పోటెత్తిన భక్తులు


పూజలు నిర్వహిస్తున్న అర్చకుడు శివస్వామి

కూడేరు: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సోమవారం కూడేరులో ప్రఖ్యాతిగాంచిన స్వయంభు శివపార్వతుల జోడు లింగాల సంగమేశ్వర స్వామి పుణ్యక్షేత్రానికి మండలంనుంచే కాకుండా జిల్లా నలమూలల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. దీంతో ఆలయం ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడింది.భక్తులు తొలుత ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేపట్టారు.తర్వాత స్వయంభు లింగాలను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా శివనామస్మరణ మార్మోగింది. అర్చకులు మహేష్,శివ స్వామి జోడు లింగాలకు క్షీరాభిషేకం, రుద్రాభిషేకం వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేపట్టారు.

నేడు వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

రాయదుర్గంటౌన్: పట్టణంలో బుధవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు కార్యక్రమం షెడ్యూల్ వివరాలను ఆయన మంగళవారం విడుదల చేశారు. బుధవారం సంకల్ప యాత్ర వాహనం రాయదుర్గానికి వస్తుందన్నారు. పట్టణంలోని రాణీఛత్రం వద్ద ఉన్న 11వ సచివాలయం వద్ద ఉదయం 10 గంటలకు, వినాయక సర్కిల్‌లో మధ్యాహ్నం 3 గంటలకు కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయ సిబ్బంది హాజరై విజయవంతం చేయాలన్నారు.

క్రీడలతోనే ఐకమత్యం


బహుమతి అందజేస్తున్న దృశ్యం

బొమ్మనహాళ్: క్రీడలతో ఐకమత్యం చేకూరుతుందని ఉద్దేహాళ్ యూత్ సభ్యులు విశ్వనాథ్‌రెడ్డి, రవి, విజయ్ అన్నారు. మండలంలోని ఉద్దేహాళ్ గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మూడు రోజుల నుంచి గ్రామీణ క్రీడాకారులకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయం సాధించిన మున్నా జట్టుతో పాటు రన్నర్స్ రవి జట్టుకు ట్రోఫీలను యూత్ సభ్యులు అందజేశారు. కార్యక్రమంలో రాజు, యల్లప్ప, గ్రామస్తులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఇరుముడి


అయప్ప స్వామికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

కూడేరు: మండల కేంద్రంలోని సంగమేశ్వర స్వామి ఆలయంలో అయ్యప్ప మాలధారులు ఇరుముడి కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. తొలుత అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం గురుస్వామి బుర్రా ఎర్రిస్వామి మాలధారులకు ఇరుముడి కట్టారు. ఈ సందర్భంగా అయప్ప స్వామి నామస్మరణ మార్మోగింది. అనంతరం మాలధారులు శబరిమలకు తరలివెళ్లారు.

ట్రాక్టర్ బోల్తా.. డ్రైవర్‌కు గాయాలు

రాయదుర్గంటౌన్: మండలంలోని మారెంపల్లి తండా వద్ద మంగళవారం ఇటుకల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా పడడంతో డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. రాయదుర్గం నుంచి మారెంపల్లికి ట్రాక్టర్‌లో ఇటుకలు వేసుకుని వెళ్తుండగా మారెంపల్లి తండా వద్ద ట్రాలీ కిందకు వాలడంతో ప్రమాదం జరిగింది. ఘటనలో డ్రైవర్ ప్రకాష్‌కు తల, కాళ్లకు రక్త గాయాలయ్యాయి. అతడిని వెంటనే రాయదుర్గం ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఘటనపై రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

ఉత్సాహంగా గిరకబండి లాగుడు పోటీలు


హంచనహాల్‌లో గిరక బండి లాగుడు పోటీలు ప్రారంభిస్తున్న దృశ్యం

విడపనకల్లు: మండలంలోని హంచనహాల్ గ్రామంలో సంక్రాంతిని పురస్కరించుకుని మంగళవారం సర్పంచు పార్వతి ఆధ్వర్యంలో గిరక బండి లాగుడు పోటీలు నిర్వహించారు. పోటీలో దండు గోపాల్, నాగేపల్లి లక్ష్మీనారాయణ, కురువ మూకన్న ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వారికి వరుసగా రూ.6,000, రూ.4,000, రూ.3,000 అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కేశన్న, వన్నూరప్ప, రైతులు పాల్గొన్నారు.

నేడు ఎంపీ తలారి రంగయ్య పర్యటన

కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త , ఎంపీ తలారి రంగయ్య బుధవారం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ మేరకు ఎంపీ కార్యాలయం నుంచి మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఉదయం 10 గంటలకు కళ్యాణదుర్గం పట్టణంలోని ఉమానగరలో ఉన్న శ్రీసాయికృష్ణ జూనియర్ కళాశాలలో నియోజకవర్గంలోని యానిమేటర్లతో సమావేశం కానున్నారు. అలాగే మధ్యాహ్నం 1.30 గంటలకు శెట్టూరు మండలం యాటకల్లులో కొల్లాపురమ్మ జాతరలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2.30 గంటలకు లక్ష్మంపల్లిలో జరిగే జాతరలో ఆయన పాల్గొంటారు. నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు.

మురుగు సమస్యకు పరిష్కారం

వజ్రకరూరు: మండలంలోని గూళ్యపాళ్యం గ్రామంలో సర్పంచు కురుబ లక్ష్మయ్య చొరుతో ప్రజల ఇబ్బందులు తొలగాయి. పోస్టాఫీసు కాలనీలో డ్రైనేజీలు చిన్నవిగా ఉండటంతో ఇళ్లలో నుంచి వచ్చే మురుగు ముందుకు వెళ్లలేక నిల్వ ఉండి రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. వారి ఇబ్బందులను తెలుసుకున్న సర్పంచు మంగళవారం మురుగు నిల్వ ఉండకుండా సులభంగా ముందుకు వెళ్లేలా తగు చర్యలు తీసుకున్నారు. దీంతో గ్రామస్తులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.